

## తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా రంగు శ్రీనివాస్

**శెనార్తి మీడియా, మంచిర్యాల :**

మంచిర్యాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా రంగు శ్రీనివాస్ నియమితులయ్యారు. హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో ఆదివారం జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీల సందర్భంగా రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వాజిద్ అలీఖాన్ ఆయనకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రంగు శ్రీనివాస్ మాట్లాడుతూ.. తైక్వాండో క్రీడకు మంచి భవిష్యత్తు ఉందని, ఈ క్రీడ శారీరకంగా, మానసికంగా బలాన్ని పెంపొందిస్తుందని తెలిపారు. తనపై నమ్మకంతో ప్రధాన కార్యదర్శిగా నియమించిన వాజిద్ అలీఖాన్, వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం కృష్ణ, కోశాధికారి మారుతి లకు కృతజ్ఞతలు తెలిపారు.



## తెలంగాణ క్రికెట్ క్యాంపునకు బెల్లంపల్లి క్రీడాకారుడు

**శెనార్తి మీడియా, మంచిర్యాల :**

హైదరాబాద్‌లోని ఎం.ఎస్.కే ప్రసాద్ ఇంటర్నేషనల్ క్రికెట్ అకాడమీలో నిర్వహించిన సౌత్ జోన్ క్రికెట్ ఎంపిక పోటీల్లో బెల్లంపల్లి క్రీడాకారుడు రెడ్డి రిత్విక్ అద్భుత ప్రదర్శనతో తెలంగాణ క్రికెట్ క్యాంపుకు ఎంపికయ్యాడు. వైఎస్‌సీఎల్ (యూత్ స్టార్స్ క్రికెట్ లీగ్) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. అండర్-14 విభాగంలో రిత్విక్ నైపుణ్యం కనబరిచి ఎంపిక కాగలిగాడు. క్యాంపు ఎంపికతో పాటు రిత్విక్‌కు మూడు సంవత్సరాల పాటు స్పాన్సర్‌షిప్ కూడా లభించనుంది. అతడిని పలువురు సీనియర్ క్రీడాకారులు అభినందించారు.

## అత్యుత్తమ పీఎంశ్రీ పాఠశాలల ఎంపిక

**శెనార్తి మీడియా, గంగాధర:** ప్రధాన మంత్రి స్కీం ఫర్ రైసింగు (పీఎంశ్రీ) కింద ఇప్పటికే రాష్ట్రంలో ఎంపికైన పాఠశాలల్లో జిల్లాకు ఒక దానిని అత్యుత్తమంగా ఎంపిక చేస్తూ ఆదివారం సాయంత్రం ఉత్తర్వులు వెలువడ్డాయి. నిధుల సద్వినియోగం, అన్ని రకాల కార్యక్రమాల అమలు, విద్యార్థుల సంఖ్య, ఏటా వెలువడు తున్న ఫలితాలు, పాఠశాలల్లో వసతులు.. ఇతర కార్యక్రమాల అమలును ప్రామాణికంగా తీసుకున్నారు. వీటికి ప్రత్యేక నిధులు, చేపట్టే కార్యక్రమాలపై విధివిధానాలు త్వరలో కేంద్ర ప్రభుత్వం వెల్లడించనుంది.

# జీవో 49 రద్దు చేసే వరకు ఉద్యమాలు

**మాజీ ఎంపీ సోయం బాపురావు**



**శెనార్తి మీడియా, ఆదిలాబాద్:**

రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడిగా మాజీ ఎంపీ సోయం బాపురావు నియమితులయ్యారు. ఈ మేరకు ఆదివారం ఆదిలాబాద్ ఎస్టీ భవన్ లో ఏర్పాటు చేసిన ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమంలో సమితి రాష్ట్ర అధ్యక్షుడిగా ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనకు ఆదివాసీ పెద్దలు నియామకపత్రం అందజేసి అభినందనలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, కాంగ్రెస్ నాయకులు, వివిధ రాష్ట్రాల నుంచి ఆదివాసీ నేతలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు, ఆదిలాబాద్ మాజీ ఎంపీ సోయం బాపురావు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం జీవో నంబర్ 49 రద్దు చేసే వరకు ఉద్యమాలు చేపడతామని తెలిపారు. బీజేపీ, బిజెపిఆర్ఎస్ కుట్ర పన్ని 49 జీవో తెచ్చాయని మండిపడ్డారు.ఆదివాసులకు అన్యాయం అయితే ఇల్లు అమ్మి అయినా ఉద్యమం చేసి, ఆదివాసుల పక్షాన నిలబడతానని పేర్కొన్నారు. పార్లమెంట్ సమావేశాల్లో 49 జీవో రద్దు చేయాలని, లేనిపక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.






# సింగరేణి పరిరక్షణే లక్ష్యం



**శెనార్తి మీడియా, మంచిర్యాల :**

సింగరేణి పరిశ్రమను కాపాడుకోవడానికి, కార్మిక హక్కులను నిలబెట్టేందుకు అందరూ ఉద్యమానికి ముందుకు రావాలన్నారు బీఎంఎస్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య. ఆదివారం ఆర్కే-5 గనిపై వాల్ పోస్టర్ ఆవిష్కరించిన అనంతరం ప్రధాన కార్యదర్శి యతిపతి సారంగపాణితో కలిసి మాట్లాడారు. సెప్టెంబర్ 17 వరకు నిర్వహించే దేశవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాల్లో సింగరేణి కార్మికులు భాగస్వాములై విజయవంతం చేయాలన్నారు. పరిశ్రమ పరిరక్షణ, కార్మిక హక్కుల కోసం నిరంతరంగా ఉద్యమాలు కొనసాగించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. యాజమాన్యం కొత్త బొగ్గు గనులు ప్రారంభించి కొత్త ఉద్యోగులను నియమించాలన్నారు. బొగ్గు పరిశ్రమల్లో 100 శాతం భద్రతా నిబంధనలు పాటించాలని, విచక్షణ రహిత ఉత్పత్తి లక్ష్యాలు, అనురక్షిత మైనింగ్ వల్ల కలిగే కాలుష్యాన్ని అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈపీఎఫ్ తరహాలో రూ.15 వేల పెన్షన్ పథకానికి 1.16 శాతం కేంద్ర సహకారం జమ చేయాలని కోరారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు కనీసం రూ.1000 పెన్షన్ శాతం వాయిదా లేకుండా అందేలా చూడాలని, ఒప్పందం జరిగిన తేదీ నుంచి బకాయిలు చెల్లించాలని సూచించారు. ఈ సమావేశానికి బీఎంఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు నాతాడి శ్రీధర్ రెడ్డి అధ్యక్షత వహించగా, సెంట్రల్ సెక్రటరీ మాదాసు రవీందర్, ట్రెజరర్ ఆకుల హరి, కార్యదర్శి రాగం రాజేందర్, గూడ శ్రీకాంత్, మేకల స్వామి, కట్కూరి సతీష్, గోల్ల మహేందర్, రామకృష్ణ, చంద్రశేఖర్, కిరణ్ కుమార్, కుంట రాజు, పాగిడి శ్రీకాంత్, చల్ల ప్రశాంత్, బుర్ర అరుణ్ గౌడ్ పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం అందజేత

**శెనార్తి మీడియా, మంచిర్యాల:** జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) జిల్లా మాజీ అధ్యక్షులు నిమ్మరాజుల శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఆయన కుటుంబానికి రాష్ట్ర కమిటీ నాయకులు ఆది వారం ఆర్థిక సాయం అందజేశారు. శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యం, పదివేల రూపాయల ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మొగుళ్ల భద్రయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోట రాజయ్య, రాష్ట్ర కార్యదర్శి ఓడేటి చంద్రశేఖర్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఇంజన్ సాంబశివరావు, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు మోతే రవీందర్, జిల్లా అధికార ప్రతినిధి, న్యాయవాది సూరమల్ల యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘాలకు ఎన్నికలు జరపాలి



- **జీఎంపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాల్వ సురేష్**

**శెనార్తి మీడియా,శంకరపట్నం :**

జిల్లాలోని గ్రామ ప్రాథమిక గొర్రెలు, మేకలు పెంపకందారుల సహకార సంఘాలకు వెంటనే ఎన్నికలు నిర్వహించాలని జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి కాల్వ సురేష్ డిమాండ్ చేశారు. ఆదివారం శంకరపట్నం మండల కేంద్రంలో జరిగిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గొర్లకాపరులు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారని, వాటి పరిష్కారానికి సహకార సంఘాలు కీలక భూమిక పోషిస్తాయని చెప్పారు. జిల్లాలో 243 సంఘాలు ఉండగా 130కే ఎన్నికలు నిర్వ హించడం విచక్షకరమన్నారు. శంకర పట్నం మండలంలో 18 సంఘాలుండగా కేవలం 5 సంఘాలకే ఎన్నికలు జరిగాయన్నారు. మిగిలిన సంఘాలకూ వెంటనే ఎన్నికలు జరిపి ప్రజాప్రాతినిధ్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. గొర్రెలకు నట్టల నివారణ మందులు మూడు ఏళ్లుగా మంజూరు కాకపోవడం వల్ల కాపరులు ఆర్థికంగా నష్టపోతున్నారని తెలిపారు. ఈ మందులను పశువైద్యశాలల్లో తక్షణమే అందుబాటులోకి తేవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమా వేశంలో సంఘ గౌరవాధ్యక్షుడు గొర్ల కొమరయ్య యాదవ్, కార్యదర్శి కన్నెవెణి తిరుపతి యాదవ్, మాజీ సర్పంచ్ సంపత్ కురుమ, గద్దపాక సంఘం అధ్యక్షుడు జంగ జైపాల్ యాదవ్, ముక్కెర కొమురయ్య, దొంగల తిరుపతి, భూస తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## వర్షా నికి కూలిన ఇల్లు

**శెనార్తి మీడియా,శంకరపట్నం :**

శంకరపట్నం మండలంలోని మొలంగూర్ గ్రామంలో శనివారం అర్ధరాత్రి చోటుచేసుకున్న భారీ వర్షానికి ఓ కుటుంబం ఇల్లు కూలిపోయింది. గ్రామానికి చెందిన జంపాల పోషయ్య–రాధమ్మ దంపతుల నివాసం వర్షానికి కూలిపోయింది. ప్రాణాపాయం తప్పినప్పటికీ ఆస్తినష్టం సంభవించింది. తాము నిరాశ్రయులమై పోయామని, ప్రభుత్వం స్పందించి ఆర్థిక సహాయం అందించాలని బాధితులు కోరుతున్నారు.



# యూరియా లారీ వచ్చిన గంటల్లోనే..

**శెనార్తి మీడియా,శంకరపట్నం:**

శంకరపట్నం మండలంలోని కన్నాపూర్ గ్రామంలో యూరియా కోసం రైతులు పడిగాపులు పడాల్సి వస్తున్నది. ఆదివారం గోదాం వద్దకు యూరియా లారీ వచ్చింది. విషయం తెలియడంతో స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. ఒక్కొక్కరికి మూడు, నాలుగు బస్తాల చొప్పున ఇచ్చారు. దీంతో కొన్ని గంటల్లోనే బస్తాలు అయిపోయాయి. ఈ క్రమంలో చాలా మంది రైతులకు యూరియా దొరకక వెనుదిరిగి వెళ్లిపోవాల్సి వచ్చింది. గ్రామంలో యూరియా సరఫరా తక్కువగా ఉండడంతో రైతుల్లో ఆందోళన నెలకొంది.

## శిథిల భవనాలతో విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు



**శెనార్తి మీడియా, మంచిర్యాల:** జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల పాత భవ నాలు శిథిలావస్థలో ఉండటంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పీడీఎస్ యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.శ్రీకాంత్ అన్నారు. వర్షాకాలంలో పైకప్పులు లీక్ అవుతుండగా, పలు హాస్టళ్లకు డైనింగ్ హాల్స్ లేకపోవడం, భద్రతలేని గదుల్లో విద్య కొనసాగించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. 'మన ఊరు–మన బడి' కింద పెండింగ్‌లో ఉన్న నిర్మాణాలను పూర్తిచేయాలని, శిథిల భవనాలను తొలగించి కొత్తవాటిని నిర్మించాలని డిమాండ్ చేశారు. కలెక్టర్, ప్రజాప్రతినిధులు తక్షణం స్పందించాలని పీడీఎస్‌యూ కోరింది. కార్యక్రమంలో జిల్లా నాయకుడు కె.కార్తీక్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**శెనార్తి మీడియా,శంకరపట్నం :**

ఇటీవల కాలంలో విద్యుత్ షాక్ తో మృతి చెందిన వంకాయ గూడెం గ్రామానికి చెందిన మూల రాకేష్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన నాగార్జున డైరీ సీఈవో ప్రసాద్,డైరీ ఏజీఎం సుధాకర్ వారి కుటుంబానికి లక్ష రూపాయలు అందజేశారు.డైరీ సి ఈ ఓ మాట్లాడుతూ నాగార్జున డైరీ లో ట్రాన్స్పోర్టరుగా పనిచేసిన రాకేష్ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ప్లాంట్ మేనేజర్ శ్రీనివాస్,సంతోష్,మాజీ సర్పంచ్, రాహుల్ ,సూపర్వైజర్లు నరేష్,స్వామి, తదితరులు పాల్గొన్నారు.





## లబ్ధిదారులకు రేషన్ కార్డుల పంపిణీ

**శెనార్తి మీడియా, మంచిర్యాల :** పొన్నారం గ్రామపంచాయతీ పరిధిలో అర్హులైన లబ్ధిదారులకు మంజూరైన నూతన రేషన్ కార్డులను ఆదివారం పంపిణీ చేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీడీవో ఎన్. రాజేశ్వర్ రేషన్ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని అర్హులందరికీ రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు తెలిపారు. రేషన్ కార్డుల మంజూరు నిరంతర ప్రక్రియ అని, ఇప్పటికీ కార్డు రాని అర్హులు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి హరీష్, రేషన్ డీలర్ బి. లింగయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ ఈద లింగయ్య, కాంగ్రెస్ నాయకులు మాసు సంతోష్ కుమార్, పెంచాల రాజలింగు, నీలం ఆనంద్, కాపురపు సతీష్, గోసిక వినయ్ కుమార్, నీలం రవి, సుధమల్ల శ్రీనివాస్, బేర నాగరాజ్, లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వర్షా లు, వ్యాధులపై అప్రమత్తంగా ఉండండి

- **యూరియా దుర్వినియోగంపై కఠిన చర్యలు**
- **ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రత్యేక అధికారి సర్ఫరాజ్ అహ్మద్**

**శెనార్తి మీడియా, కరీంనగర్:** ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రత్యేక అధికారి సర్ఫరాజ్ అహ్మద్ జిల్లా అధికారులతో ఆదివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో చెరువులు, జలాశయాలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని సూచించారు. ఆపద మిత్ర వాలంటీర్లను అందుబాటులో ఉంచాలన్నారు. వ్యవసాయేతర అవసరాలకు యూరియా వినియోగం నిరోధించేందుకు నిరంతర తనిఖీలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. గోదాముల్లో నిల్వలపై సమాచారం బోర్డులు ఏర్పాటు చేయాలని, రైతుల వివరాలను రిజిస్టర్లో నమోదు చేయాలని సూచించారు. యూరియాకు సంబంధించిన అవగాహన రైతుల్లో పెంపొందించాలన్నారు. డెంగీ, మలేరియా వంటి సీజనల్ వ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. మందుల నిల్వలు, ఇంటింటా సర్వేలు వేగవంతం చేయాలన్నారు. రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలన్నారు.అడిషనల్ కలెక్టర్ అశ్విని వాకడే మాట్లాడుతూ కలెక్టరేట్, మున్సిపల్ కార్యాలయాల్లో 24 గంటల కంట్రోల్ రూములు ఏర్పాటు చేశామని, జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 7 డెంగీ, 1 మలేరియా కేసులు నమోదైనట్లు తెలిపారు. లోయర్ మానేరు డ్యాంలో 6.49 టీఎంసీల నీటి నిల్వ ఉందన్నారు. యూరియా అక్రమ వినియోగంపై తనిఖీలు కొనసాగుతున్నాయని వివరించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీఓ మహేశ్వర్ పాల్గొన్నారు.